నిజామాబాద్ | కామారెడ్డి
వార్త

# సెల్ టవర్ ఎక్కి మహిళల నిరసన

## సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**రుద్రూర్, డిసెంబర్ 30 (ప్రభాతవార్త ) :**
రుద్రూర్ మండల కేంద్రంలో మహిళలు సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. గ్రామస్తులు, మహిళా మండలి నాయకులు గ్రంథాలయ స్థల విషయంలో గత 16 రోజులుగా పంచాయతీ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నారు. గ్రామంలోని సమస్యలను అధికారులు, పాలకులు పరిష్కరించడం లేదంటూ శుక్రవారం బహుజన స్త్రీ శక్తి మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలు సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 16 రోజులుగా దీక్షలు చేపడుతున్న పాలకులు, అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# కమల వికాసం కోసం..

- విస్తారక్ లను నియమించిన బిజెపి
- నెలలో మూడు రోజులు మకాం
- ఎల్లారెడ్డికి ఎమ్మెల్యే రఘునందన్ రావు
- జుక్కల్ కు మాజీ మంత్రి వివేక్
- కార్యకర్తల్లో ఉత్సాహం

















**నిజామాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త**
భారతీయ జనతా పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంగా గురువారం సమావేశం నిర్వహించింది. ఇందులో పార్టీ పటిష్టానికి చర్యలు చేపట్టింది. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్ ఆదేశాల మేరకు 119నియోజకవర్గాలకు విస్తారక్ లను నియమించింది. ఈ మేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ విస్తారక్ లను నియోజకవర్గాల వారీగా ప్రకటించారు. అందులో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని తొమ్మిది నియోజకవర్గాలకు ప్రకటించిన విస్తారక్ ల పేర్లు ప్రస్తుతం జిల్లా అంతటా చర్చనీయాంశం అయ్యాయి. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి హైదరాబాద్ మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి బిజెపి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి, బోధన్ నియోజకవర్గానికి ముల్కాల మల్లారెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గానికి అప్పల గణేష్ చక్రవర్తి, బాల్కొండ నియోజకవర్గానికి పవార్ రామారావు పాటిల్, కామారెడ్డి నియోజకవర్గానికి మాజీ జడ్పీ చైర్మన్ సుహాసిని రెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఫైర్ బ్రాండ్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, బాన్సువాడ నియోజకవర్గానికి సురభి నవీన్, జుక్కల్ నియోజకవర్గానికి మాజీ మంత్రి వివేక్ వెంకట్ స్వామిలను నియమించారు. అంతేకాకుండా నిజామాబాద్ నగరానికి చెందిన ధన్ పాల్ సూర్య నారాయణను సిర్పూర్ నియోజకవర్గానికి, కామారెడ్డికి చెందిన కాటిపల్లి వెంకట రమణ రెడ్డిని నిర్మల్ నియోజకవర్గ విస్తారక్ లుగా నియమించారు.

**నెలలో మూడు రోజులు:**
విస్తారక్ లుగా నియమించబడిన వారందరు పార్టీ పటిష్టతకు కీలకంగా వ్యవహరిస్తారు. నెలలో మూడు రోజులు సంబంధిత నియోజకవర్గంలో ఉండాల్సి ఉంటుంది. స్థానిక నాయకులను, ఇతర ఇంచర్జులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లడం వీరి పని. అలాగే ఇకడి క్షేత్ర స్థాయి పరిస్థితులను హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లాడం చేస్తారు. పార్టీ, అభ్యర్థుల బలాలు, బలహీనతలు అంచనా వేసి, ఎప్పటికప్పుడు అధిష్టానం దృష్టికి చేరవేయాలి. ఫలితంగా మెరుగైన ఫలితాలు వస్తాయని పార్టీ పెద్దలు అంటున్నారు.

**నాయకుల్లో జోష్:**
విస్తారక్ ల నియామకంతో పార్టీ నాయకులు, కార్యకర్తల్లో జోష్ కనిపిస్తుంది. పార్టీ పెద్దలు విస్తారక్ వదవితో తమకు అందుబాటులో రావడం కలిసి వచ్చే అంశమని అంటున్నారు. నేరుగా మాట్లాడే అవ కాశం వచ్చిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వంపై, ప్రజా వ్యతిరేక విధానాలపై ఎదురుదాడి చేస్తున్నపుడు, పార్టీ పెద్దల అండతో రెచ్చిపోవడం ఖాయం అంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపించిన దృష్ట్యా పార్టీ పటిష్టానికి వేగం పుంజుకుంటుందంటున్నారు. చూడాలి మరి విస్తారక్ ల నియామకం బిజెపికి ఏ మేరకు కలిసి వస్తుందో.

# బైరి నరేష్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి




**నందిపేట ప్రభాతవార్త:**
హిందూ దేవుళ్ళ ను కించపరుస్తూ హిందూ దేవుళ్ళ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ ను వెంటనె అరెస్ట్ చేసి పి డి ఆక్ట్ నమోదు చెయ్యాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రోజు ఉమ్మడి నందిపేట కు చెందిన అయ్యప్ప స్వాములు ధర్నా నిర్వహించారు.అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ హిందు దేవుళ్ళ ను కించపరుస్తూ అనుచిన వ్యాఖ్యలు చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీసెల మాట్లాడిన బైరి నరేష్ ను తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని లేని యెడల హిందువులు అందరిని కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండలం లోని అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

# ప్రధాని మాతృమూర్తికి నివాళులు




**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**
ఆర్మూర్ పట్టణంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి హీరాబేన్ మోదీ శుక్రవారం రోజు ఉదయం 3 గంటల సమయంలో పరమపదించినారు. ఆమె అకాల మరణం యావత్ భారత దేశ ప్రజానీకానికి దిగ్భ్రాంతిని కలిగించింది. ఆమె ఆత్మ శాంతి కోసం భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్మూర్ మున్సిపాల్టీ పరిధిలో ఉన్నటువంటి అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించడమైనది. ఆమె 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం, అంతేకాకుండా ఓ వివేకానంద, శివాజీ లాంటి పుత్రున్ని ఈ దేశం కోసం, ధర్మం కోసం, ఓ ప్రగాఢ దేశభక్తుడైన నరేంద్ర మోడీని జన్మనివ్వడం ఈ దేశ ప్రజలు చేసుకున్నటువంటి అదృష్టం గా తెలియజేస్తూ. నరేంద్ర మోడీ గారి కుటుంబానికి భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ... ఆ భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకోవడమైనది.ఈ కార్యక్రమంలో బిజెపి నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నరసింహారెడ్డి, ఆర్మూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్, బిజెపి ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పోల్కం వేణు, బిజెపి ఆర్మూర్ పట్టణ ఉపాధ్యక్షులు ధోండి ప్రకాష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల బాలు, బిజెపి ఆర్మూర్ పట్టణ ఐటీ సెల్ కన్వీనర్ సైవే రాజు, బీజేవైఎం ఆర్మూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉదయ్ గౌడ్, గిరిజన మోర్చా ఆర్మూర్ పట్టణ ఉపాధ్యక్షులు గూగులోత్ తిరుపతి నాయక్, ఓబిసి మోర్చా ఆర్మూర్ పట్టణ ఉపాధ్యక్షులు పోహార్ నవీన్, డల్లి దేవేందర్, దోండి హంస్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## సి.పి కే.ఆర్.నాగరాజు





**సిరికొండ,ప్రభాతవార్త 30**
విద్యార్థులు సైబర్ మోసాల పైన కనీస అవగాహన కలిగి ఉండాలని, మోసగాళ్లను పసిగట్టాలని సిపి కేఆర్ నాగరాజు పేర్కొన్నారు.శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలోని సిపి కార్యాలయంలో స్థానిక సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడలలో రాష్ట్రస్థాయిలో గెలుపొందినందుకు వారిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండాలని, వాటి వినియోగానికి వెచ్చించే సమయాన్ని, చదవడానికి వెచ్చించినట్లయితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు. విద్యార్థులు వ్యసనాల బారిన పడి తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, కాబట్టి వ్యసనాలకు బానిసలు కావద్దని, అబ్దుల్ కలాం మాటలను స్ఫూర్తిగా తీసుకొని, క్రమశిక్షణతో చదువులో రాణించి, తల్లిదండ్రుల, పాఠశాల యాజమాన్యం యొక్క ఆశయాలను నెరవేర్చాలని వివరించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్ గురించి వివరించారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరగాళ్లు, బ్యాంకు వారి పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని, అపరిచితులు ఎవరైనా వాట్సాప్ లో గాని, ఇంస్టాగ్రామ్ లో గాని, ఫేస్బుక్లలో, సామాజిక మధ్యమాలలో ఫ్రెండ్ రిక్వెస్ట్ లు పంపినట్లయితే వాటిని అంగీకరించవద్దని, తమరికి ఎవరిపైనైనా అనుమానం వచ్చినట్లయితే, వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ సైబర్ క్రైమ్ 1930 నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ లేదా డయల్ 100 మొదలగు వాటికి సమాచారం అందించాలని, తదితర అంశాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ రావట్ల నర్సయ్య సిపి నాగరాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడా పోటీలకు మైనారిటీ పాఠశాల విద్యార్థినిలు




**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**
రెంజల్ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు జాతీయ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యాయురాలు భాగ్యశ్రీ తెలిపారు. 18వ నేషనల్ ఇంటర్ డిస్టిక్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలను ఇటీవల నిజామాబాద్ నగరంలో నిర్వహించారు. నవీపేట్ మండల కేంద్రంలో ఉన్న రెంజల్ పరిధి మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినిలు సఫియా డిస్కస్, షార్ట్ పుట్ అండర్ 16, కీర్తన షాట్ పుట్ అండర్ 14 లో బంగారు పథకాలను సాధించి జాతీయ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. అదే విధంగా యాస్మిన్ నాజ్ డిస్కస్ అండర్ 16 పోటీలలో బ్రాంజ్ మెడల్ పథకాన్ని సాధించి జాతీయ క్రీడలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు హర్షియ నజం జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థినిలను అభినందించడం జరిగింది.

# బైరి నరేష్ వివాదాస్పద వ్యాఖ్యలపై అయ్యప్ప స్వాముల నిరసన



**ప్రభాతవార్త కోటగిరి, పోతంగాల్**
కోటగిరి మండల కేంద్రంలో బైరీ నరేష్ వివాదాస్పద వ్యాఖ్యలపై నిరసిస్తూ అయ్యప్ప మాలదారులు అంబేద్కర్ వద్ద ధర్నా నిర్వహించారు. కొడంగల్ ఒక సభలో హిందూవుల మనోభావాలు దెబ్బ తీస్తూ హిందూ దేవుళ్లను కించపరిచే విధంగా మాట్లాడిన బైరి నరేష్‌ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అయ్యప్ప దీక్ష స్వాములు, హిందూ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. సుమారు గంటన్నరపాటు ట్రాపిక్ స్తంభించింది మండల కేంద్రంలో బైరి నరేష్ దిష్టిబొమ్మకు చెప్పుల దండ వేసి దహనం చేశారు. అనంతరం సీఐ, ఆర్ఐలకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ.. హిందువుల గురించి, హిందువుల దేవుళ్ళ గురించి కించపరిచే విధంగా మాట్లాడి హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్న బైరి నరేష్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కఠినమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో దేశవాప్తుగా అయ్యప్ప స్వాములు ఏకమై బైరి నరేష్‌కు బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వాములు బిర్కుర్ గంగాధర్, సుదం శంకర్ , సాయిలు,బ్రమ్మరెడ్డి, సత్తిష్, రమేష్ గాండ్ల శ్రీనివాస్ అయ్యప్ప స్వాములు హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్, అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో రాస్తారోకో

**ప్రభాతవార్త రుద్రూర్**
కొడంగల్ లో నిన్న జరిగిన సమావేశంలో హిందువుల మనోభావాలను కించపరిచి, దేవి, దేవతలను దూషించిన నాస్తిక సంఘము రాష్ట్ర అధ్యక్షులు బైరి నరేష్ ను వెంటనే అరెస్టు చేయాలని, దీనిని నిరసిస్తూ రుద్రూర్ మండల కేంద్రంలోని విశ్వహిందూ పరిషత్, అయ్యప్ప స్వామి సేవా సమితి. సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాన రహదారిపై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువుల మనోభావాలను కించపరిచి, దేవి దేవతలను దూషించిన బైరి నరేష్ ను వెంటనే అరెస్టు చేసి, పీడీ యాక్ట్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు. లేనిపక్షంలో హిందువులంతా ఏకమై ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం బస్టాండ్ ప్రాంగణం నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా తరలివెళ్ళి పోలీస్ స్టేషన్ లో వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ నిరసన కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ధర్మప్రసారక్ పార్వతి మురళి, ప్రశాంత్ గౌడ్, పత్తి రాము, అక్కపల్లి నాగేందర్, డాక్టర్ సంతోష్, అయ్యప్ప స్వాములు పద్మ ప్రదీప్,పారుపల్లి సంగమేశ్వర్, గ్రామస్తులు కాసుల శ్రీనివాస్, పోతురాజు లింగం, తాటికొండ రఘు, గణేష్, శ్రీనివాస్, కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.



# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ.. ఇరువురికి తీవ్ర గాయాలు

**ప్రభాతవార్త రుద్రూర్**
రుద్రూర్ మండల కేంద్రం నుండి వర్ని వెళ్ళే ప్రధాన రహదారి పై శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. రుద్రూర్ గ్రామానికి చెందిన వ్యక్తి వర్ని వైపుకు వెళ్తుండగా, మరొక వ్యక్తి బోధన్ వైపుకు వస్తుండగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందజేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 అంబులెన్సులో ఆస్పత్రికి తరలించారు.

# నకిలీ ఏజెంట్లను ఎన్‌కౌంటర్‌కు చేయాలి

## కోటపాటి నరసింహా నాయుడు



**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ పట్టణంలో ప్రెస్ మీట్ ద్వారా కోటపాటి నరసింహా నాయుడు గల్ఫ్ ఏజెంట్ల మోసాలకు అంతం లేదా? నకిలీ ఏజెంట్ల ఎన్ కౌంటర్ కు కోటపాటి డిమాండ్ చేశారు. ఉత్తర తెలంగాణలో గల్ఫ్ ఉద్యోగాల పేరిటి నకిలీ ఏజెంట్లు, సబ్ ఏజెంట్లు ఇష్టారాజ్యం నడుపుతున్నారు.ముఖ్యంగా నిజామాబాద్ ,కరీంనగర్ , అదిలాబాద్ జిల్లాలో నిత్యం అమాయకులను మోసం చేస్తూనే ఉన్నారు. గల్ఫ్ దేశాలలో ఉద్యోగాల పేరిటి లక్షల రూపాయలు గుంజుకొని విసిట్ వీసా పై పంపిస్తున్నారు . వారిని అదుపులో పెట్టే వారె లేరు అమాయకులైన యువకుల దగ్గర లక్ష రూపాయలకు పైగా తీసుకొని అక్కడి దేశాల్లో 40/50 వేల జీతం అని నమ్మబలికి, అక్కడికి తీసుకొని వెళ్ళాక పర్మినెంట్ ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేస్తున్నారు. ఏదో ఒక ఉద్యోగం చూపించినా అక్కడి కఠినమైన వాతావరణం లో పనిచేయ్యలేక ఇంటికి వస్తామంటే రాలేక , అక్కడి చట్టాల ప్రకారం లక్షల రూపాయలు పెనాల్టీ కట్టలేక సతమతం అవుతున్నారు . ఇక్కడి ఏజెంట్ పై ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడం వలన మోసాలు కొనసాగుతూనే ఉన్నాయి. చర్యలు తీసుకోవాల్సిన పోలీస్ శాఖ నిస్తేజంగా ఉంది . ఇటీవల 5 నెలల క్రితం దేవర్ల శేఖర్, కొత్తపల్లి, నందిపేట్ మండలం, బట్టు భోజేందర్ , ఉమ్మెడ , మచ్చర్ల రవీందర్, తూంపల్లి ,సిరికొండ గ్రామాలకు చెందిన యువకుల నుండి చిక్కెల స్వామి , నిజామాబాద్ (మం) తాళ్ల కొత్తపేట గ్రామానికి చెందిన సబ్ ఏజెంట్ ఒక్కొక్కరి నుండి 82, వేలు తీసుకొని ఓమన్ దేశంలో క్లీనింగ్ సెక్షన్లో పని ఉందని నెలకు 25 వేల జీతామని చెప్పి మస్కట్ తీసుకెళ్లి ఒక రూమ్ లో నాలుగు నెలల పైగా ఉంచి ఎటువంటి పని చూపించలేదు . యువకులు ఇంటికి వద్దామంటే ఒక్కొక్కరు 1,20,000 వేలు పెనాల్టీ కట్టమని అక్కడి అధికారులు చెప్తున్నారు . ఇప్పటికే అక్కడి ఇండియన్ ఎంబాసి లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఎటువంటి జవాబు రావడం లేదు ఇంటిదగ్గర తల్లిదండ్రులు తల్లడిల్లుతున్నారు. యువకుల తల్లిదండ్రులు ఈరోజు ఆర్మూర్ కు వచ్చి తమ పిల్లలను ఏ విధంగానైనా ఇండియాకు రప్పించాల్సిందిగా కోటపాటి నరసింహా నాయుడు గారిని వేడుకున్నారు. విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. కోటపాటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నకిలీ ఏజెంట్ల దోపిడీని అరికట్టాలంటే వెంటనే ఇప్పటికే వందలాది మంది యువకులను మోసగించిన చిక్కెల స్వామిని అరెస్టు చేసి అతని చేత మస్కట్లో చిక్కుకున్న వారికి పెనాల్టీ కట్టించి ఇండియాకు రప్పించే బాధ్యత అతనిపై పెట్టాలి. ముందుగా తీసుకున్న రూ"82 వేలు వాపస్ ఇప్పించాల్సిందిగా డిమాండ్ చేశారు. శుక్రవారం రోజు అటు ఇండియన్ ఎంబాసికి ఇటు పోలీస్ శాఖకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఏజెంట్ల మోసానికి విరుగుడుగా ప్రతి జిల్లాలో ఒక్కరో ఇద్దరో నకిలీ ఏజెంట్లను ఎన్కౌంటర్ చేయాల్సిందిగా కోటపాటి డిమాండ్ చేశారు.

# 'బైరి నరేష్‌పై వెంటనే పీడీ యాక్ట్ పెట్టాలి'

**బిచ్కుంద, ప్రభావార్త**

బిచ్కుంద మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ 108 సోమలింగ శివచార్య మహా స్వామిజీ మఠ సంస్థాన్ బిచ్కుంద పీఠాధిపతులు మరియు అయ్యప్ప సేవా ట్రస్ట్ బిచ్కుంద ఆధ్వర్యంలో నిన్న కొడంగల్ సభలో బైరి నరేష్ అనే వ్యక్తి హిందూ దేవతల పైన కలియుగ దైవం అయ్యప్ప స్వామి పైన అనుచిత వాక్యాలు చేసి హిందువుల మనోభావాలను,అయ్యప్ప స్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడుతూ మరియు హిందూ దేవ్వుళ్ళ కించ పరుచినందుకు బిచ్కుంద మండల కేంద్రంలోని అయ్యప్ప స్వాములు అందరు కలిసి బిచ్కుంద అయ్యప్ప ఆలయం నుండి బస్టాండ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్లలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు అంతా కలిసి బిచ్కుంద పోలీస్ స్టేషన్ లో బైరి నరేష్ అనే వ్యక్తి పైన కఠినమైనచర్యలు తీసుకోవాలని, పీడీ యాక్ట్ చట్టం పెట్టాలని ఇటువంటి నాస్తికుల నుండి మరోసారి హిందూ దేవతల పైన అనుచిత వాక్యాలు చేసినట్లయితే ఊరుకునేది లేదని పోలీస్ స్టేషన్లో బైరీ నరేష్ పై పిర్యాదు చేసి , బిచ్కుంద ఎస్సై శ్రీధర్ రెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో బాలరాజ్ గురుస్వామి, రమణ గురుస్వామి, శెట్టిపల్లి విష్ణుస్వామి, నౌషా నాయక్, చేతన్, పత్తి లక్ష్మణ్, సాయిని పండరి, సాయినాథ్ గొండ,పుల్లెన్ విట్టల్, బొమ్మల లక్ష్మణ్,నాయిని బలరాజ్, సంతోష్ కర్క, రాజు పటేల్, శంకర్ మిరిండా,నుకల రాజు ,పత్తి నారిందర్, హుందే బస్వరాజ్ , సూరీష్ గొండ ,దర్పల్ సంజు ,నల్చర్ బలన్న, సంజు స్వామి శ్రీసముందర్, గంగాధర్, అరుణ్ పోతుల, ప్రళద్ స్వామి, నందు పటేల్,కొడవర్ పండరి, సంతోష్ రెడ్డి,పెద్ద ఎక్లరా సేవాసమితి తరపున ప్రదీప్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక నాయకులు ఓమయ్యకు ఘన సన్మానం



**బాన్సువాడ డిసెంబర్ 30 ప్రభావార్త**

బాన్సువాడలో శుక్రవారం కార్మిక నాయకున్ని ఘనంగా సన్మానించడం జరిగింది. బాన్సువాడ లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న వై ఓ మయ్య కి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శిగా జాతీయ సమితి సభ్యులుగా ఎన్నుకున్నందున బాన్సువాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సభకు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు అధ్యక్షత వహించగా జాతీయ సమితి ఎన్నికైన నాయకులు ఓమయ్య మాట్లాడుతూ తనపై ప్రేమతో గౌరవంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకి సిద్ధం కావాలన్నారు ప్రస్తుత ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు వ్యక్తులకు వాటి ఆస్తులను దానధర్మం చేస్తున్నాయని నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారని పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచడం లేదన్నారు టాక్స్ ల పేరు మీద ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేసే ప్రభుత్వం పెట్టుబడిదారులు బ్యాంకుల్లో చేసిన అప్పుల మాఫీకి వాడుతున్నారని అంబానీ ఆధా నీలాంటి జేబు సంస్థ లాగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు రాబోయే కాలంలో కార్మిక వర్గం ప్రజలు చైతన్యంతో కూడిన పోరాటం చేస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ నాయకులు శంకర్ సివిల్ సప్లై కార్పొరేషన్ నాయకులు భూమయ్య, పుట్టి సాయిలు, బాలరాజు, రాపర్తి సాయిలు, ధర్మం, హనుమాన్లు, షాప్ ఉద్దీన్, సాయి కుమార్, లక్ష్మి, పోషవ్వ పాల్గొన్నారు.

# చిరుత సంచారం

### పులి జాడ కోసం అదునాతనమైన కెమెరాలు బిగింపు

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:ఫారెస్టు అధికారులు



**నందిపేట, ప్రభాత వార్త:**

నందిపెట్ మండల్ షాపూర్ గ్రామ శివారులో నిన్నటి నుంచి చిరుత రెండు పిల్లలతో కలిసి సంచరిస్తుంది అని గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు తెలిపారు. శుక్రవారం నాడు ఉదయం మండల రేంజ్ అధికారి శ్రీనివాస్, డిప్యూటీ రేంజ్ అధికారి సుధాకర్ వాటి కాలి ముద్రలు పరిశీలించి నిర్ధారణ చేయడం జరిగింది. షాపూర్ శివారులో అడవి జంతువులు ఉన్నది వాస్తవం అని అవి చిరుతలు కానీ ఏవి అయిన ప్రజలు భయపడటం అవసరం లేదు , రైతులు వ్యవసాయం కోసం వెళ్లే వారు ఒంటరి కాకుండా గుంపుగా వెళ్లాలని వాటికి ఎలాంటి హాని చేయకూడదు హాని చేసినట్లు అయితే క్రిమినల్ కేస్ నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుంది అదేవిధంగా షాపూర్ చుట్టుపక్కల గ్రామస్తులు జాగ్రత్తగా ఉండాలని పులులు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్తున్నాయి అని తెలుసుకోవడానికి అదునతమైన కెమెరాలు బిగిస్తునట్లు అదేవిధంగా బోను ఏర్పాటు చేస్తాం అని తెలుపుతున్నాం అటవీశాఖ అధికారుల వెంబడి గ్రామ సర్పంచ్ మురళి,ఉపసర్పంచ్ మహేష్,కొమిరె సుధాకర్, శంకర్ ఉన్నారు.

# తపస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే




**ప్రభాతవార్త, బిచ్కుంద**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) 2023 కాలెండరు ను గౌరవ తెలంగాణ ప్యానల్ స్పీకర్ జూకల్ శాసనసభ్యులు శ్రీ హన్మంత్ షిండే తన కార్యాలయంలో ఆవిష్కరించారు. జుక్కల్ శాసనసభ్యులు ప్యానల్ స్పీకర్ హనుమంత్ షిండే గారిని తపస్ నాయకులు కలిసి భరతమాత చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కారక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షుడు. జిల్లా ఉపాధ్యక్షుల యెన్నావార్ జనార్ధన్, జిల్లా కార్యదర్శి రచ్చ శివకాంత్, బాన్సువాడ డివిజన్ సభ్యులు షేక్ ఖయ్యూం, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బస్వరాజ్ పటేల్, జిల్లా బాధ్యులు హీరా జాదవ్, బిచ్కుంద మండల తపస్ అధ్యక్షులు యం సంజయ్, ప్రధాన కార్యదర్శి ముత్యాల సందీప్ కుమార్, జయచంద్, రాకేష్ పాల్గొన్నారు.

# కేజీవీల్ ట్రాక్టర్లను బీటీ, సీసి రోడ్లపై నడిపితే చట్టరీత్యా చర్యలు



**మెండోరా, ప్రభాతవార్త:**

మండలంలోని అన్ని గ్రామాల కేజీవీల్ ట్రాక్టర్ యజమానులను ఉద్దేశించి శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సతీష్ రెడ్డి మాట్లాడారు. కేజీవీల్స్ కు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా నడుపొద్దని అలా నడిపితే ప్రభుత్వ బీటీ రోడ్లు,సీసీ రోడ్లు ధ్వంసం అయితున్నందున ఇక ముందు జాగ్రత్తలు తీసుకోకుండా కేజీవీల్ ట్రాక్టర్లు నడుపొద్దని యజమానులకు సూచనలు తెలిపారు. మండలంలోని గ్రామాలలో సీసీ రోడ్లను బీటీ రోడ్లను కాపాడుకునే బాధ్యత గ్రామ ప్రజలందరికీ ఉంది కాబట్టి ఎవరైనా కేజీవీల్స్ తో ట్రాక్టర్లను రోడ్లపైకి తీసుకొని వస్తే ఎస్సై మెండోరా చరవాణి నెంబర్ 8712659864, పీఎస్ నంబర్-8712659763 కు గాని డయల్100 కు గాని సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ట్రాక్టర్ల యజమానులు పాల్గొన్నారు.

# మంత్రి సహకారంతో రైతు బీమా సహాయం



**బాల్కొండ, ప్రభాతవార్త**

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సహకారంతో రెండు కుటుంబాలకు రైతు భీమా ప్రొసీడింగ్ కాపీలను శుక్రవారం బాల్కొండ మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ రైతు వేదిక భవనంలో శుక్రవారం ఎంపీపీ లావణ్య-లింగాగౌడ్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి,వ్యవసాయ మండల అధికారి మహేందర్ రెడ్డి,రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ నాగులపల్లి రాజేశ్వర్,సర్పంచిలు భూస సునీత,గద్చుందా కల్పన అనిల్,ఉప సర్పంచ్ లింభారెడ్డి ఎంపీటీసీ అనుగుల రాంరాజ్ గౌడ్,మండల నాయకులతో కలిసి 2 రైతు భీమా ప్రొసీడింగ్లను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్కొండ మండలం జలాల్పూర్ గ్రామానికి చెందిన కత్తి రాజన్న,కత్తి గంగారాం ఇద్దరు రైతులు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు రూ5 లక్షలు రైతు బీమా భీమా ప్రొసీడింగ్ కాపీలను బాధిత కుటుంబాలకు అందజేశామని వారు తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుభీమా పథకాన్ని ప్రవేశ పెట్టారని రైతుపై ఒక్కరూపాయి కూడా భారం పడకుండా ఇన్సూరెన్స్ కంపెనీకు ప్రభుత్వమే ఖర్చులు భరిస్తూ రైతుభీమా అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.రైతు మరణించిన వారం రోజుల లోపే రైతు నామిని ఖాతాలో రూ5 లక్షలు జమ అవుతున్నాయని తెలిపారు,లబ్ది పొందిన కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి మంత్రి ప్రశాంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ వేంపల్లి పెద్ద రాజేశ్వర్,జక్క రాజేశ్వర్,నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తౌటు గంగాధర్,గ్రామ శాఖ అధ్యక్షులు సాగర్ యాదవ్,గద్చుందా ప్రదీప్,వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వేంపల్లి చిన్న రాజేశ్వర్,సయ్యద్ మాజారోద్దీన్,సొసైటీ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ గౌడ్, ఏఈఓలు కృష్ణవేణి,గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పిప్పెరా అశోక్, సభ్యులు జక్కం నరేష్,రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల రిలే నిరాహార దీక్ష



**బాల్కొండ, ప్రభాతవార్త**

బాల్కొండ మండల కేంద్రంలోనిరాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వచ్చే నెల జనవరి 6వ తేదీ లోపు (అంగన్ వాడి, ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజనం) స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 18 నుంచి రిలే నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోపునూర్ చక్రపాణి తెలిపారు. ఈ సందర్భంగా బాల్కొండ మండల విద్యావనరుల కేంద్రంలో సమ్మె నోటీస్ సరళి కాపీని మండల విద్యాధికారికి అందజేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ పెంచిన జీవో ప్రకారం రూ. 3 వేల జీతం అందివ్వడం లేదని, అక్టోబర్, నవంబర్, డిసెంబర్ మూడు నెలల బకాయిలు ప్రభుత్వం అందజేయడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. వచ్చే నెల 6వ తేదీ లోపు సమస్యలు పరిష్కరించని యెడల 18 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహారదీక్షలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం అధ్యక్షులు జోగు రాంచందర్, ప్రమీల, శశికళ, రాణీ, సత్తెమ్మ తదితరులు ఉన్నారు.

# ప్రధాని తల్లి మృతికి సంతాపం తెలిపిన సభాపతి

**బాన్సువాడ డిసెంబర్ 30 ప్రభాతవార్త**

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడి తల్లి హీరాబెన్ మోడి మృతి పట్ల శుక్రవారం సంతాపం వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి. హీరాబెన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు స్పీకర్ పోచారం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీవో

**మెండోరా, ప్రభాతవార్త:**

మండలంలోని బుస్సాపూర్,సోన్ పేట్ గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న మనబడి మన ఊరు కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న కిచెన్ షెడ్,సంప్, టాయిలెట్స్ పనులను పరిశీలించిన ఎంపీడీవో శ్రీనివాస్, గ్రామ సర్పంచులు గోపిడి సుజాత గంగారెడ్డి, గోలి పోశెట్టి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆరు బయటనే అంగన్వాడి టీచర్ల పనులు

## కార్యాలయంలో మౌలిక సదుపాయలు లేక ఇబ్బందులు



**బాన్సువాడ డిసెంబర్ 30 ప్రభాతావార్త.**

ఆరుబయటే అంగన్వాడి టీచర్ల ఆఫీస్ పనులు అన్నం చందంగా బాన్సువాడ కార్యాలయం తయారయింది. బాన్సుల పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ అంగన్వాడి టీచర్లు ప్రతినెల చివరి వారంలో నిర్వహించుకునే సమావేశానికి స్థలం లేదని దానికి నిదర్శనం వారు కార్యాలయం ముందు నిర్వహిస్తున్న కార్యకల్పలే నిదర్శనమని పలువురు పేర్కొంటున్నారు .ఇప్పటికైనా సమయం అధికారులు పాలకవర్గం నాయకులు వెంటనే స్పందించి డివిజన్ కేంద్రంలో సరిపడే మౌలిక సదుపాయాలతో కూడిన కార్యాలయం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అంగన్వాడి టీచర్లు కోరుతున్నారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ కేంద్రంలోని వివిధ సెంటర్ అంగన్వాడీ టీచర్లు ప్రతినెల చివరి రోజు ఏర్పాటు చేసుకున్న మీటింగ్ కార్యక్రమాలు వివిధ అఫీస్ పనులను ఆరు బయటనే నిర్వహిస్తున్నట్టు అంగన్వాడి టీచర్లు వాపోతున్నారు. కూర్చోవడానికి సరిపోయే హాల్ లేకపోవడంతో ఆరు బయట చెట్ల క్రింద శుక్రవారం కార్యక్రమాలు నిర్వహించుకుంటు కనబడే దృశ్యాలు. పేరుకే పెద్ద కార్యాలయముగా కొనసాగుతున్న. బాన్సువాడ సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథక కార్యాలయంలో ఆరు బయటనే అఫీస్ కు సంబంధించి పనులు నిర్వహిస్తున్న అంగన్వాడి టీచర్లు ఇక్కడ వారికి మౌలిక సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బంది ఎదుర్కొంటున్నట్టు అంగన్వాడి టీచర్స్ వాపోతున్నారు.

# కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



**బోధన్,డిసెంబర్ ప్రభాతవార్త :**

బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్ తో బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 12వ రోజుకు చేరుకున్నాయి. నేటి ధీక్షలో న్యాయవాది ముస్కు గంగారెడ్డి ప్రారంభించడం జరిగింది. నిరాహార దీక్షలో న్యాయవాదులు బాణోత్ రమేష్, షేక్ మోసిన్, పి.శంకర్, దురుశెట్టి అనిల్ లు కూర్చున్నారు. ఈ సందర్భంగా గంగారెడ్డి మాట్లాడుతూ బోధన్ ప్రత్యేక జిల్లా కోసం చేపట్టిన దీక్షలకు అన్ని వర్గాలు మద్దతు తెలపడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని తెలిపారు. వామపక్షాల నాయకులు విద్యార్థి సంఘ ప్రతినిధులు, విశ్రాంత ఉద్యోగ సంఘ నాయకులు దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సి.హెచ్.వి.హన్మంతరావు, శేఖర్ బోధన్కర్, అడ్లూరి శ్రీనివాస్, నాయక్ సాయిలు, తర్ల శంకర్, స్వామి పోశెట్టి, లక్ష్మన్ స్వామి, జె.శ్రీనివాస్ గంగాధర్ గౌడ్, లక్ష్మణ్, ఆది నారాయణ, గంగా ప్రసాద్ అప్ప, గుమస్తా ఖైసర్, జమీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశిదారు అమ్ముతున్న నిందితుల అరెస్ట్

**మద్నూర్ ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ ఆదేశాల మేరకు బిచ్కుంద ఎక్సైజ్ అయిన నేను సత్యనారాయణ మరియు అభిషేక్ ఎస్ఐ మరియు సిబ్బంది కలిసి ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా కల్తీ మద్యాన్ని అరికట్టే భాగంలో జుక్కల్ నియోజకవర్గంలోని ఐదు మండలాలలో బిచ్కుంద మండలం పెద్ద కొడప్ గల్ పిట్లం జుక్కల్ మదునూర్ మండలాల్లో గల అన్ని గ్రామాలను ప్రతిరోజు తనిఖీ చేస్తున్నాము ఈ తనిఖీలో భాగంగా తేదీ 28 డిసెంబరు2022 బుధవారం సాయంత్రం మదునూరు మండలంలోని అన్ని గ్రామాలను తనిఖీ చేయగా ఇద్దరు వ్యక్తులు మహారాష్ట్రలోని అతి చీప్ లిక్కర్ అయినా దేశి దారూ 44 బాటిల్లను పట్టుకొని ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు చేసి కోర్టు ద్వారా నిజామాబాద్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది వీరికి కోర్టు నుండి 14 రోజులు రిమాండ్ అయింది ఈ దేశి దారు చీప్ లిక్కర్ అతి తక్కువ ధరకు లభిస్తుంది దీనిని త్రాగిన వారు క్రమక్రమంగా చాలా రోగాల బారిన పడతారు కారణం ఈ లిక్కర్ తయారీ లోపమే కారణం దీనిని రెక్టిఫైడ్ స్ప్రిట్(%=వా% ) ఆల్కహాలుతో తయారుచేస్తారు ఇటువంటి లిక్కర్ ప్రజల ప్రాణాలకు హాని కలిగిస్తుందని మన రాష్ట్ర ప్రభుత్వం చాలా సంవత్సరాల క్రిందట దీనిని నిషేధించింది మన రాష్ట్ర ప్రజలు అనారోగ్యాలకు గురి కావద్దని నిషేధించింది కొందరు స్వార్థపరులు ఎవరి ఆరోగ్యం పడయితే మనకేంటి మనం మంచిగుంటే అంతే చాలు అని ఇటువంటి దేశీదారు లిక్కర్ను మహారాష్ట్ర డెగ్లూర్ నుండి తీసుకువచ్చి బీదవారు అమాయకులైన ప్రజలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు దీనిని అరికట్టాలని దృక్పథంతో అన్ని గ్రామాలలో కల్తీ మద్యం పై దాడులు చేస్తూ తనిఖీలు చేస్తూ ప్రజలకు దీనిని తాగవద్దని చైతన్యం చేస్తూ ఉన్నాము మదునూరు మండలంలోని మదన్ హిప్పర్ గా గ్రామంలో ఒక వ్యక్తి దేశి దారు 24 మద్యం బాటిళ్లు అమ్ముతూ ఉన్న వ్యక్తి సిధన్ వార్ బాబురావు ను రిమాండ్ కి పంపినట్లు సిఐ ఒక ప్రకటన లో తెలిపారు.

# సాయిబాబా ఆలయంలో ఎమ్మార్వో పూజలు

**నసురుల్లాబాద్ డిసెంబర్ 29( ప్రభాత వార్త)**

నస్రుల్లాబాద్ మండలం పరిధిలో నెమలి గ్రామ శివారులోని సాయిబాబా ఆలయంలో గురువారం రోజున సాయిబాబా ఆలయంలో కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు మధ్యాహ్నం 12 గంటలకు భజనలు పాటలు హారతి నిర్వహించారు భక్తులు దర్శనం కల్పించారు ఉదయం నుంచి భక్తులు పాదయాత్రగా సాయిబాబా ఆలయంలో చేరారు భక్తులు ముఖ్య మొక్కలను చెల్లించుకున్నారు ఎమ్మార్వో సంజయ్ రావు కుటుంబ సభ్యులతో. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొని విచ్చేసి స్వామివారి దర్శించుకున్న ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



# గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**నస్రుల్లాబాద్ డిసెంబర్ 30( ప్రభాత వార్త)**

నసురుల్లాబాద్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై రంజిత్ రెడ్డి అన్నారు. రోజు రోజుకు నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సిసి కెమెరాలు ఒక్కొ సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. వ్యాపారస్తులు ఏర్పాట్లు గురించి. పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. సిసి కెమెరాలను ద్వారా ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని ఏ చిన్న సంఘటన జరిగిన వెంటనే తీసుకో వచ్చని 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. ఉన్న ప్రాంతంలో నేరాలు దొంగతనాలు చేయటానికి నేరస్తులు భయపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రంజిత్ రెడ్డి వ్యాపారస్తులు ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన కాలనీ వాసులు



**ఎడపల్లి, ప్రభాతావార్త**

ఎడపల్లి మండల కేంద్రంలోని 1 వ వార్డులో త్రాగునీటి కోసం ధర్నా చేస్తు కాలనీ వాసులు రోడ్డేక్కారు. ఈ సమస్య పై కాలనీ వాసులు ఎడపల్లి ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో రాస్తారోకో చేశారు. గత వారం రోజులుగా పంచాయితీ పాలకులు, అధికారుల చూట్టు ప్రదక్షిణలు చేసిన స్పందించలేదని వాపోయారు. సమాచారం అందుకున్న ఎడపల్లి పోలీసులు వచ్చి ఆందోళన కారుల సమస్య తెలుసుకుని వెంటనే సంబంధిత ఎడపల్లి కార్యదర్శి తో మాట్లాడించారు. వెంటనే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకోని విరమించారు.

# అయ్యప్ప స్వాముల రాస్తారోకో



**ప్రభాతవార్త,ఇందల్వాయి**

మండల కేంద్రంలోని ధర్పల్లి రోడ్డు ను దిగ్బ్బందించారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు బైరి నరేష్ హిందూ దేవతలను. హిందూ మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడి అయ్యప్ప స్వామిని కించపరిచారని ఆరోపిస్తూ శుక్రవారం అంబేద్కర్ విగ్రహ ముందు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి మాలాధారులు మాట్లాడుతూ బైరి నరేష్ పై పీడి యాక్టు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సుమారు 45 నిమిషాల పాటు రాస్తారోకో చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కానీ పోలీసులకు మాత్రం ఎలాంటి సమాచారం లేకపోవడంతో రాస్తారోకో ప్రాంతానికి ఆలస్యంగా చేరుకున్నారు. దీంతో ప్రయాణికులు. స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాస్తరోకో తో సుమారు కిలోమటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. విషయం ఆలస్యంగా తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అయ్యప్ప స్వామి మాలాధాళ్లను సముదాయించి రాస్తా రోకో ను విరమింప చేశారు. భక్తులందరినీ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని హెడ్ కానిస్టేబుల్ మోతీరాం కోరగా భక్తులు పోలీస్ స్టేషన్కు వెళ్లి బై నరేష్ పై లిఖితపూర్వక పిర్యాదు చేశారు. రాస్తరోకోలో గన్నారం సర్పంచ్ మోహన్ రెడ్డి. మల్లాపూర్ సర్పంచ్ సత్య నారాయణ.జయరామ్. రాజనర్స గౌడ్.శంకర్ గౌడ్. తిరుపతి రెడ్డి.సాయిబాబా.రాజు.రాజేందర్ రెడ్డి.జీవన్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# నర్సరీని పరిశీలించిన పి.డి



**నస్రుల్లాబాద్ డిసెంబర్ 30 (ప్రభాత వార్త)**

నసురుల్లాబాద్ మండలం కేంద్రంలోని శుక్రవారం నర్సరీని పరిశీలించిన. పిడి మొక్కలు ఎండిపోకుండా సమయానికి నీళ్లు పట్టించాలని సూచించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. లక్ష్యం మేరకు మొక్కలను పెంచాలని సూచించారు. మొక్కలు పెంచే విషయంలో జాగ్రత్తగా పాటించాలని. హరితహారం నాటికి మొక్కలు సిద్ధం చేయాలని పని సేవకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఎ సాయిలు టెక్నికల్ అసిస్టెంట్ లావణ్య ఏపీఓ సౌజన్య .ఫీల్డ్ అసిస్టెంట్ కల్లూరు సాయిలు. తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల ర్యాలీ, ధర్నా




**ఎడపల్లి, ప్రభాతవార్త:**

హిందూ దేవతల పై హేళన చేస్తూ మాట్లాడిన బైరి నరేష్ పై తక్షణమే పిడి యాక్ట్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఎడపల్లి మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములు ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి సంబంధిత పోలీసు అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అయ్యప్ప మాలధారుణ గురు స్వాములు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# నిబంధన పాటిస్తూ న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవాలి

**నసరుల్లాబాద్ డిసెంబర్ 30 (ప్రభాత వార్త )**



నస్రుల్లాబాద్ మండల పరిధి గ్రామములో నిబంధన పాటిస్తూ న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవాలని ఎస్సై రంజిత్ రెడ్డి అన్నారు. 2022 ఎన్నో మంచి జ్ఞాపకాలతో గడిచిపోతున్న సంవత్సరానికి వీడివోకులు పలుకుతూ రానున్న 2023 సంవత్సరానికి ఆనందంగా స్వాగతం పలికే వేళ జాగ్రత్తలు నియమాలు పాటించాలని తెలిపారు మద్యం తాగి వాహనాలు నడపరాదు మైనర్ ఎట్టి పరిస్థితుల్లో వాహనాల డ్రైవింగ్ అనుమతించకూడదని. వాణిజ్య సముదాయాలు నిర్ణయించిన సమయానికి మూసివేయాలని తెలిపారు. డి జే లు కానీ ఇతర శబ్దాలను ఏర్పరిచి ఇతరులకు ఇబ్బంది కలిగించే వాటికి అనుమతించలేదని తెలిపారు. దురదేశ పూరకంగా మతాలకు రెచ్చగొట్టే విధంగా మాట్లాడరాదు తెలిపారు. కోవిడ్ నిబందులను పాటించాలని. పబ్లిక్ పేస్ లో మెయిన్ రోడ్డు పైన నూతన సంవత్సర వేడుకలను నిర్వహించరాదు . ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మెలగాలని కోరుతున్నాము. మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# నాస్తికుడు నరేష్ను కఠినంగా శిక్షించాలి



**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**

నాస్తికుడు బైరీ నరేష్ ను కఠినంగా శిక్షించాలని బోధన్ అయ్యప్ప స్వాములు, బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. హిందూ దేవతలను కించపరిచే విధంగా మాట్లాడి హిందువుల మనోభావాలను దెబ్బ తీస్తూ నాస్తికుడు బైరీ నరేష్ చేసిన వ్యాఖ్యలు తప్పు పడుతూ శుక్రవారం అయ్యప్ప మాలదారులు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బైరీ నరేష్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ తో ర్యాలీ గా బయలుదేరి పట్టణ ఠాణా సిఐ ప్రేమ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బైరీ నరేష్ ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా ట్రస్టీ శివన్నారాయణ, మాలదారులు హరికాంత్ చారి, ప్రసాద్, సూర బత్తిని శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, చక్రవర్తి, బీజేపీ నాయకులు బాలరాజు, సుధాకర్ చారి, రామరాజు, విజయ్, హరి, వాసు, సందీప్ తదితరులు ఉన్నారు.

# ఎల్ఓసీ చెక్కులను అందించిన ఎమ్మెల్యే



**గాంధారి, ప్రభాతవార్త**

శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ గారు నాగిరెడ్డి పేట్ మండలం బొల్లారం గ్రామానికి చెందిన డి. మహేందర్ %వా/శీ% రాము నాయక్ కు రూ. 2,50,000 మరియు తాడ్వాయి మండలం దేమే గ్రామానికి చెందిన సాజీద బేగం %ఆ/శీ% అలీముద్దీన్ రూ. 1,00,000/ గాంధారి మండలం మేడిపల్లి గ్రామం కాశిరాం %వా/శీ% ఉల్గయ్య కు రూ. 1,00,000/- రూపాయల %బాజ% చెక్కులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిమ్స్ ఆసుపత్రి చికిత్సలో నిమిత్తం మంజూరు చేయించారు. నేడు ఎమ్మెల్యే గారి ఆదేశానుసారం నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి చెక్కులకు సంబంధిత పేషంట్ల కుటుంబ సభ్యులకు అందించిన శ్రీనివాస్ నాయక్, మరియు ఎమ్మెల్యే గారి పి.ఎ మహ్మద్ ఆరిఫ్. ఆసుపత్రిలో అత్యవసర చికిత్స నిమిత్తం సంప్రదించిన వెంటనే స్పందించి ఆపద సమయంలో ఆదుకున్న స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్ గారికి పేషంట్ల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నీలా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన



**రెంజల్ ప్రభాతవార్త డిసెంబర్ 30:**

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతమైన పోషకాహారం కూడినటువంటి భోజనాన్ని ప్రధానోపాధ్యాయులు కట్ట శ్రీనివాస్ పరిశీలించారు. శుక్రవారం నీల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం అందిస్తున్న విధానాన్ని మెనూ ప్రకారం విద్యార్థులకు పోషక ఆహారం పదార్థాలతో కూడినటువంటి భోజనాన్ని ఏజెన్సీ నిర్వాహకులు అందించాలని ఆయన సూచించారు. ఈ పరిశీలనలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, హైమద్, అబ్బయ్య, సురేష్, శారద, తాహెర్, ఉపాధ్యాయ బృందం తదితరులున్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**రెంజల్ ప్రభాతవార్త డిసెంబర్ 30 :**

న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా నియమ నిబంధనలను అతిక్రమిస్తే ,చర్యలు తప్పవని ఎస్ఐ సాయన్న సూచించారు. శుక్రవారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా సిపి ఆదేశాల మేరకు నియమ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదం,తల్లి దండ్రులు యువకులకు బైకులను ఇవ్వవద్దని, పట్టుబడితే కేసులునమోదు చేయడం జరుగుతుంది. సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం శబ్ద కాలుష్యం చేస్తూ, ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తామన్నారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దు. జిల్లావ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ,స్పెషల్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేయటం జరుగుతుందన్నారు. గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తే తిరగడం, వాహనాలతో ర్యాలీగా చేపట వద్దని ఎస్సై హెచ్చరించారు. అతిక్రమించిన వారికి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# పీడీఎస్ బియ్యం పట్టివేత




**బోధన్,డిసెంబర్ ప్రభాతవార్త :**

బోధన్ పట్టణం ఆచన్ పల్లి లో 250 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుకున్నట్లు పట్టణ సిఐ ప్రేమ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం నాలుగు గంటల సమయంలో పట్టణ పోలీసులు ఎస్ఐ పీటర్ ఆధ్వర్యంలో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తుండగా పెగడాపల్లి గ్రామం వైపు నుండి ఆచన్ పల్లి మీదుగా ఎం.హెచ్. 49. 0523 నెంబర్ గల లారీ రావడం జరిగిందని, అనుమానంతో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో ప్రజా పంపిణీ పథకం ద్వారా పంపిణీ చేసే 250 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ఉన్నట్లు తెలిపారు. బియ్యాన్ని తరలిస్తున్న లారీ డ్రైవర్ ఆగాఖాన్ ను విచారించగా ఓనర్ పేరు సికె అకీమ్ అని, బియ్యం విష్ణు కు సంబంధించిందినగా తెలిపాడన్నారు. రెవెన్యూ సిబ్బంది సంఘటన స్థలంలో పంచనామా నిర్వహించారు. అక్రమంగా బియ్యాన్ని తరలిస్తున్న లారీని సీజ్ చేసి, ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు.

# 31న దావత్ చేసుకో కానీ.. రూల్స్ మస్ట్

**గాంధారి, ప్రభాతవార్త**

గాంధారి మండల కేంద్రంలోని అన్ని గ్రామాల వారు 31 ఫస్ట్ దావత్ చేసుకోండి. కానీ పోలీసులు జారీ చేసిన నియమ నిబంధనల ప్రకారం అన్ని రూల్స్ పాటించాలని నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని గాంధారి ఎస్సై రాజేష్ వెల్లడించారు. ఈ వేడుకల సందర్భంగా ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు.

# వేణు గోపాల్ ఇనానికి ఘన నివాళులు



**మద్నూర్ ప్రభాతవార్త**

మద్నూర్ కేంద్రం అభివృద్ధి కొరకు విద్య, వైద్యం, ప్రాంగణాలు ఏర్పాటు కోసం అనేక ఎకరాల భూమి కి భూ దాత గా పేరు గాంచిన వేణు గోపాల్ సెట్ ఇనాని మృతి పట్ల మద్నూర్ గ్రామస్తులు విషాదఛాయలో ఉన్నారు. గురువారం రోజున హైదరాబాద్ లోని స్వగృహం లో అనారోగ్యం తో మృతి చెందడం పట్ల గ్రామస్తులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శుక్రవారం రోజున గ్రామస్తులు మార్కెట్ సముదాయం పూర్తిగా బంధు పాటిస్తూ వేణు గోపాల్ నా ఆత్మకు శాంతి కలగాలని బంధు పాటించడం జరిగింది. శుక్రవారం రోజున మద్నూర్ కేంద్రంలో గాంధీ చౌక్ లో అన్ని వర్గాల వారు సంయుక్తంగా కలిసి కట్టుగా ఏర్పడి వేణు గోపాల్ సెట్ ఇనాని చిత్ర పటానికి పూలమాలలు వేసి భక్తి శ్రద్ధ తో నివాళు లర్పించారు. గ్రామ సర్పంచ్ దరస్వార్ సురేష్, పశు వైద్యుడు విజయ్ బండివార్, సామాజిక కార్యకర్త రమేష్ సెట్ తమ్మేవార్, బి. ఆర్. యస్. పార్టీ మండల అధ్యక్షుడు సంగమేశ్వర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు, విద్యార్థులు 2 (రెండు ) నిమిషాలు మౌనం పాటిస్తూ వారి ఆత్మకు భగవంతుడు స్వర్గం లో ఉన్నత స్థానం కల్పించాలని అన్ని వర్గాలు ముక్తకంఠంతో దేవుడి తో ప్రార్తించడం జరిగింది. అలాగే మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ సురేష్, ఉప సర్పంచ్ విట్టల్ బోయిన్ వార్ ఆధ్వర్యంలో పాలక వర్గం సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అయ్యప్ప స్వామిపై బైరి నరేష్ వివాదాస్పద వ్యాఖ్యలు




**గాంధారి, ప్రభాతవార్త**

గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం అయ్యప్ప భక్తులు బైరి నరేష్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు గాంధారి అయ్యప్ప స్వామి భక్తులు అతనిపై పీడీ యాక్ట్ పెట్టాలని గాంధారి ఎస్సై రాజేష్ సమక్షంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గాంధారి అయ్యప్ప స్వామి భక్తులు, పెద్దలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# బైరీ నరేష్ను కఠినంగా శిక్షించాలి



**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**

అయ్యప్ప స్వామి గురించి హిందూ దేవుళ్ళ గురించి, హిందువుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరీ నరేష్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ తో తెరాస యువజన విభాగం ఆధ్వర్యంలో పట్టణ సిఐ ప్రేమ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్, రవి శంకర్ గౌడ్, సంజు పటేల్, శంకర్ తదితరులు ఉన్నారు.

# పోలీస్ స్టేషన్లో బైరి నరేష్ పై పిడి యాక్ట్ నమోదు చెయ్యాలని ఫిర్యాదు

## అయ్యప్ప స్వామి భక్తుల రాస్తారోకో




**ఆర్మూర్ ప్రతినిధి ప్రభాతవార్త**

ఆర్మూర్ పట్టణంలో శుక్రవారం నాడు అఖిల భారత దీక్ష ప్రచార సమితి మరియు ఆర్మూర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యస్వామి మరియు హిందూ దేవతలను కొడంగల్ లో గురువారం నాడు జరిగిన ఒక సభలో బైరి నరేష్ అనే వ్యక్తి హేళన చేస్తూ కించ పరుస్తూ వ్యాఖ్యలు చేయడాన్ని నిరశిస్తూ ఆర్మూర్ కెనాల్ బ్రిడ్జీ పై రాస్తరోకో చేసి పోలీస్ స్టేషన్ కు ర్యాలీ వెళ్లి అతని పై పిడి యాక్ట్ నమోదు చెయ్యాలని పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గురు స్వామి నగేష్ శర్మ మరియు పెంట జలంధర్ జిల్లా ప్రధాన కార్యదర్శి (అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ) లు మాట్లాడుతూ ఎవరైనా హిందూ దేవతలను గాని హిందువుల మనోభావాలను కించ పరిచే విధంగా మాట్లాడిన బైరి నరేష్ ను వెంటనే అరెస్ట్ చెయ్యాలని కోరుతూ ,ఎవరైనా భవిష్యత్లో ఈ లాంటి వ్యాఖ్యలు గాని హిందూ మనోభావాలను రెచ్చ గొట్టే విదంగా ప్రవర్తిస్తే తగిన బుద్ది చెబుతామని పెర్కొన్నారు. ఎవరి భావజాలన్నీ వారు గొప్ప చెప్పుకుంటే తప్పు లేదని , ఇతరుల నమ్మకాలపై ఎలాంటి వ్యాఖ్యలు చెయ్య రాదని సూచించారు. ఈ కార్యక్రమం లో నగేష్ శర్మ గురు స్వామి, పెంట. జలంధర్ జిల్లా ప్రధానా కార్యదర్శి అయ్యప్ప దీక్ష ప్రచార సమితి,డోనపల్ రాజేశ్వర్ డివిజన్ అధ్యక్షులు, సురేష్ మండల ప్రధానా కార్యదర్శి, అయ్యప్ప సేవా సమితి సలహా దారులు పోల సుధాకర్, జనార్ధన్ గౌడ్ , ఆరె రాజేశ్వర్ సమితి సభ్యులు కొండవీటి శ్యామ్, చేపూర్ ధను ,అశోక్ , కాటికే విజయ్ సియేట్ ,వేణు ,ఒడ్డెన్న శేరు, దత్తు , సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

